# తెలివైన తల్లిదండ్రులు

రమేష్ ఒక ధనవంతుడి కుమారుడు.అతడు చాలా సోమరివాడు. చదువుకోవడానికి ఇష్ట పడేవాడు కాదు.కానీ అతని తల్లిదండ్రులు అతను బాగా చదువుకోవాలని కోరుకున్నందున పాఠశాలకు వెళ్ళేవాడు.

ఒక రోజు అతను పాఠశాలకు వెళ్ళకుండా ఉండటానికి ఒక ప్రణాళిక గురించి ఆలోచించాడు. అతను చాలా అనారోగ్యంతో ఉన్నానని తల్లిదండ్రులకు చెప్పాడు.ఆందోళన చెందిన తల్లిదండ్రులు అతన్ని డాక్టర్ దగ్గరకు తీసుకొని వెళ్ళి, అన్ని పరీక్షలు చేయించారు. కానీ అతనిలో ఏ లోపం లేదని డాక్టర్ చెప్పారు.అయిన రమేష్ తనకు ఆరోగ్యం బాగు లేదని, తాను చాలా బలహీనంగా ఉన్నానని, బడికి వెళ్ళనని ఫిర్యాదు చేశాడు.

తల్లిదండ్రులు అతనికి ఒక గుణపాఠం నేర్పించాలని అనుకున్నారు.వారు అతనికి రొట్టె మరియు పాలును మాత్రమే ఇచ్చారు. రమేష్ ని టీవి చూడటానికి గానీ, స్నేహితులతో ఆడుకోవడానికి గానీ అనుమతించలేదు.

ఒక వారం గడిచింది. రమేష్ కు ఇదంతా నచ్చలేదు. తాను మళ్లీ సాధారణ భోజనం తినాలని, తన స్నేహితులతో ఆడుకోవాలని, టీవి చూడాలని అనుకున్నాడు.వెంటనే వెళ్లి తన తల్లిదండ్రులకు తాను బాగు అయ్యానని పాఠశాలకు వెళ్తానని చెప్పాడు.వారి ప్రణాళిక పనిచేసినందుకు తల్లిదండ్రులు చాలా సంతోషించారు.

www.msbadi.com

LIVEWORKSHEETS